TELANGANA
RESOURCE CENTRE

"CHANDRAM" 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

# తెలంగాణ రిసోర్స్ సెంటర్ ప్రెస్ నోట్

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 16.11.2013, శనివారం సాయంత్రం హిమాయత్‌నగర్‌లోని చంద్రం భవన్‌లో ఈ వారం **'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-పోలవరం ప్రాజెక్టు జాతీయ హోదా-భద్రాచలం, మునగాల పై పేచీ'** అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. **ఈ చర్చా కార్యక్రమంలో ముందుగా కావుల సరస్వతి దర్శకత్వం వహించిన "వరమా శాపమా"(DAMNED) సం॥2013, 50ని॥ల లఘు చిత్రం సాయంత్రం 5 గం॥లకు ప్రదర్శించారు.** తదనంతరం జరిగిన చర్చా కార్యక్రమంలో వక్తలుగా
ఆర్. విద్యాసాగర్ రెడ్డి, రిటైర్డ్ ఛీఫ్ ఇంజనీర్, సెంట్రల్ వాటర్ కమిషన్, శ్రీ జూలూరు గౌరీ శంకర్, సీనియర్ జర్నలిస్ట్, మరియు ప్రెసిడెంట్, తెలంగాణ రచయితల వేదిక, దేవరుప్పల భీమయ్య, రిటైర్డ్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్, శ్రీ చర్వాక, స్టేట్ వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ విద్యావంతుల వేదిక...తదితరులు పాల్గొన్నారు.

అప్పుల పాలైపోయింది జనత
తప్పుల కుప్పైపోయింది ప్రభుత
ప్రాజెక్టులకు పడుతున్నాయి గండ్లు
రాజ్యాధికారులకగుపడవు కండ్లు
బాపూ! నువ్వేడున్నావు బాపూ!
చూపు మాకెవడున్నాడు కాపు

– కాళోజీ

తెలంగాణ ప్రాంతంలో ప్రతి పల్లె , ప్రతి గ్రామం ఒక చారిత్రక ఘట్టం. ఒక అద్భుత పోరాట సంస్కృతి కలిగిన నేలతో కొర్రెలు పెట్టే సంస్కృతి కలిగిన ఆంధ్రప్రాంతం కలిసి మొత్తం తెలంగాణను దోచుకుని ఈరోజు ఆ దోపిడీ చేజారిపోతోంటే కొత్త కొత్త కొర్రిలతో వివాదాలు లేపుతోంది.
కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఇస్తున్నాం అని చెప్తూనే పోలవరానికి జాతీయ హోదా ఇస్తున్నాం అని చెప్పింది. ఇదే తరతరాల కుట్రల వారసత్వం. ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో 276, ఒరిస్సాలో 16, ఛత్తీస్‌గడ్‌లో 14 గ్రామాలు, దాదాపు 2 లక్షల మంది ఆదివాసీ, ఆదివాసేతరులు, సుమారు 1.20 లక్షల ఎకరాల సాగుభూమి ముంపునకు గురవుతుందనే విషయాన్ని ప్రభుత్వమే చెబుతున్నది. కానీ 800 గ్రామాలు, 4 లక్షల జనాభా నిర్వాసితులవుతారనేది నిపుణుల అంచనా. ఇదే జరిగితే తెలంగాణలో మానవ ప్రకృతి విధ్వంసం జరుగుతుంది. ఈ ప్రాజెక్టు గిరిజన ప్రజల ముంపు సమస్యతోపాటు ఉత్తర తెలంగాణ గోదావరి పరీవాహక ప్రాంత ప్రజానీకానికి సంబంధించిన సమస్యగా మారింది. అయితే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం ఈ విధ్వంశానికి ఒప్పుకోదు కాబట్టి భద్రాచలం మాది అంటున్నారు. ఇంకోవైపు మునుగాల నాది అంటున్నారు.

మునగాల ప్రాంతం 1949, జూలై 1న ఈస్టిండియా కంపెనీ నుంచి నల్గొండ జిల్లాలో కలిసింది. ఇంకా చరిత్రలోకి వెళితే

TELANGANA
RESOURCE CENTRE

“CHANDRAM” 490, St.No.11, Himayatnagar, Hyderabad-29 Tel.No. 040-64524554 Fax: 040-27635644
Mobile: 9030626288 E-mail: trchyd@gmail.com Website: www.trchyd.org

1236 నుంచే కాకతీయుల కాలంలో సామంత రాజ్యంగా ఉంది. తెలంగాణ సాయుధ పోరాటంలో సాయుధ శిక్షణ కేంద్రం మా మునగాలలో ఉంది. మునగాల, లింగగిరి ముమ్మాటికీ తెలంగాణలో భాగం. సరిహద్దు దురాక్రమణ చేస్తే సహించం. మీరు మునగాల అడిగితే మరి నిజాం నవాబు పాలనలో ఉన్న వజ్రాల గని ఉన్న ప్రాంతం పరిటాల సంగతేంటి? తెలంగాణ నుంచి విడదీస్తామంటే ప్రజలు ఏ ఉద్యమానికైనా సిద్ధంగా ఉన్నారు అని వక్తలు పేర్కొన్నారు. కేవలం ముంచడానికి, విధ్వంసం చేయడానికే భద్రాచలం అడుగుతున్నారు. 500 ఏళ్ళ చరిత్ర ఉన్న భద్రాచలాన్ని ఆంధ్రాలో కలపాలనే పాలకుల కుట్రపై ప్రజలు మండిపడుతున్నారు. అదే విధంగా ఖమ్మం జిల్లాలోని భద్రాచలం డివిజన్, మునుగోడు డివిజన్‌లను సీమాంధ్రలో విలీనానికి ఓ కుట్ర జరుగుతున్నది. భద్రాచల రామదాసుగా పేరుగాంచిన కంచర్ల గోపన్న క్రీ.శ. 1680 వరకూ జీవించి ఉన్న కర్నాటక సంగీత వాగ్గేయకారుడు. ఆయన జన్మ స్థలం- పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రం దక్కన్ ప్రాంతంలోని వరంగల్ జిల్లాలోని ఖమ్మం మేట్ తాలూకా గ్రామం నేలకొండపల్లి. ఆయనతానీషా సుల్తాన్‌కు రెవెన్యూ వసూలు అధికారి(తహసీల్దారు) గా విధులు నిర్వర్తించేవాడు. దేవాలయ పునర్నిర్మాణం కోసం విరాళాలు సేకరించి ఆలయ నిర్మాణం చేశాడు. దానికి 12 ఏళ్ళు కారాగార శిక్షను అనుభవించాడు.ఆ తర్వాత తానీషా ఆరు లక్షల నగదు భద్రాచల క్షేత్ర అభివృద్ధికే తిరిగి ఇచ్చాడనేది చరిత్ర. అప్పటి నుంచి దక్కన్ ప్రభువులు ప్రతి ఏటా శ్రీరామ నవమికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు కానుకగా పంపడం ఆనవాయితీగా వస్తున్నది.

భౌగోళికంగా చూసినా 17 సెప్టెంబర్ 1948 వరకూ భద్రాచల క్షేత్రం హైద్రాబాద్ రాజ్యంలోనే ఉండేది.

ఇంక చరిత్రలోకి వెళ్తే 1687లో ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించాడు. 1724 వరకూ ఢిల్లీ నుంచే పాలన సాగింది. మొగలాయిల పాలనలోనూ తెలంగాణలో భద్రాచలం అంతర్భాగంగానే ఉంది. అసలు కుట్రను గమనిస్తే భద్రాద్రి రాముడికంటే డివిజన్‌లో విస్తరించిన ఖనిజాలు, గోదావరి నీటిపై ఆశ, ఏజెన్సీలో 181 కి.మీ.లో ప్రవహిస్తున్న గోదావరి నీళ్ళను ఆసాంతం లాగేసుకోవాలనేది వారి కుట్ర. పోలవరం కోసం భద్రాచలాన్ని అడుగుతున్నారని, గిరిజనుల జీవితాల విధ్వంసం చేసేందుకే ఈ పేచీ అని వక్తలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తోటపల్లి జగన్‌మోహన్ రావు, శ్యాంప్రసాద్ రెడ్డి, ప్రొ. అన్వర్‌ఖాన్, యాదయ్య మొదలైనవారు పాల్గొన్నారు.

బోనకుర్తి సోమేశ్వర్
కో-ఆర్డినేటర్
టిఆర్‌సి